క్లుప్తంగా

'పల్లా'ను కలిసిన మండల నాయకులు



బచ్చన్నపేట: జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సోమవారం నక్కల పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలియా చిట్టిబాబుతో పాటు పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లాకు శాలువా కప్పి స్వీట్లు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంతటా కాంగ్రెస్ పార్టీని ఆదరించినా నియోజకవర్గ ప్రజలు సంక్షేమానికి పట్టం కట్టారని అన్నారు. ఎమ్మెల్యే పల్లాతో పాటు అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మండల నాయకులు బావండ్ల కృష్ణంరాజు, దూడల కనుకయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

ప్రజలు కోరుకున్న మార్పు గెలిచింది



దేవరుప్పుల: అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి ప్రజల కోరుకున్న మార్పు గెలిచిందని పాలకుర్తి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి జెరిపోతుల ఉపేందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పాలకుర్తి నియోజక వర్గ ప్రజలు విజ్ఞతకలవారన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, గెలుపు, ఓటములు సహజమని తెలిపారు. పాలకుర్తి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి.. ఎర్రబెల్లి దయాకర్‌రావుపై గెలవడంతో హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన అసంపూర్ణంగా ఉన్న పనులను పూర్తిచేయాలని కోరారు. తొలుత విద్య, వైద్యానికి ప్రాధాన్యతతో, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని ఆకాంక్షించారు.

ప్రజా తీర్పు శిరోధార్యం



పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీర్పు శిరోధార్యం అని బీజేపీ అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీకి ఓటు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తల కృషి అభినందనీయం అన్నారు. రాబోయే రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని అన్నారు,. పార్టీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆందోళన చెందొద్దు'

పాలకుర్తి: బీఆర్ఎస్ పార్టీ ఓటమిపై నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందొద్దని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. ఆ పార్టీ మండల కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ నాగిరెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, మాచర్ల ఎల్లయ్య, కడుదుల కర్ణాకర్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో జరిగిన నష్టాలను సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెంచీల బహూకరణ



రఘునాథపల్లి: మండలంలోని పాట్టిగుబ్బటి తండా గ్రామ పంచాయతీకి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర సోమవారం సిమెంట్ బెంచీలు బహూకరించారు. ఈ సందర్భంగా స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామ కూడలిలో గ్రామస్తులు సేద తీరేందుకు బెంచీలు అందజేసిన ఇందిరకు కృతజ్ఞతలు తెలిపారు.

కబడ్డీ మహిళా జట్టుకు టీషర్టుల పంపిణీ

హన్మకొండ: ఈనెల 4నుంచి 6వ తేదీ వరకు నిజామబాద్ జిల్లా బూసాపూర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో పాల్గొనే వరంగల్ క్రీడా జట్టుకు టీషర్టులను పంపిణీ చేశారు. హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో సోమవారం జరిగిన పంపిణీ కార్యక్రమంలో కబడ్డీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఎండీ.అబ్దుల్లాఖాన్, ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, కోచ్ నారాయణ, బాధ్యులు అస్లాంఖాన్, వినయ్‌కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన



జనగామ: సంబురాల్లో పాల్గొన్న కాంగ్రెస్ లీగల్‌సెల్ సభ్యులు



జఫర్‌గఢ్: నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



కొడకండ్ల: సంబురాలు చేసుకుంటున్న నాయకులు

జఫర్‌గఢ్: ప్రజలు మెచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పాలన అందించనుందని ఆ పార్టీ జిల్లా నాయకులు కట్టా మనోజ్‌రెడ్డి, అన్నెబోయిన భిక్షపతి, మంచాల ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు ప్రజలు అధికసంఖ్యలో మద్దతు తెలిపారన్నారు. స్వల్ప ఓట్లతో నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి చెందినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలు పూర్తిగా నమ్మి గెలిపించారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో పాటు ప్రతి ఇంటింటికీ అందేలా కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ధైర్యంతో ఎదుర్కొని కాంగ్రెస్ గెలుపునకు పాటుపడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ద్వారా తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తుందన్నారు. అనంతరం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున బాణసంచాలు పేల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు సిహెచ్ కృష్ణమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, సదయ్యగౌడ్, ఎండీ ముక్తర్‌అలీ, శ్రీనివాస్, అజయ్, భాష, రడపాక డానియల్, తాటికాయల రాజేందర్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంబురాలు

జనగామ: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని స్వాగతిస్తూ ఆ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో లీగల్ సెల్ చైర్మన్ గంగు నాగరాజ శర్మ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ సభ్యులు రవీందర్‌రెడ్డి, జమాల్ షరీఫ్, చాట్ల నర్సింగ్‌రావు, నర్సిరెడ్డి, ఎండబట్ల పర్శరాములు, గాజుల రవీందర్, భిక్షపతి, బొట్ల వినోద్, చెరుకు చంద్రశేఖర్, బండి మధుసూదన్, పెండ్లి అశోక్‌రెడ్డి, క్రాంతి, సానియా తాజ్మీన్, ఇట్టబోయిన జ్యోత్స్న, రేఖ, బిర్రు స్వప్న, కవిత, ఆకుల శ్రీనివాస్, జహంగీర్, సంపత్, చంద్ర శేఖర్, ఇరిగి అశోక్, అయిలయ్య, యుగేందర్, యాదగిరిగౌడ్, వట్టిపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కృతజ్ఞతలు

కొడకండ్ల: పాలకుర్తిలో చరిత్రను తిరగరాసి మార్పునకు నాంది పలికిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి అఖండ విజయంతో మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబురాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుర్మార్గ పాలనకు ప్రజలు చరమగీతం పాడి నవ శకానికి నాంది పలికారని, యువ నాయకురాలైన యశస్వినిరెడ్డికి మండల ఓటర్లు సంపూర్ణ మద్దతు నిచ్చి మెజారిటీ అందించారని, పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేశారని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్‌లో కొనసాగిస్తూ మరిన్ని ఫలితాలు సాధించుకొందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామాల అధ్యక్షులు, ముఖ్య నాయకులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, మండల కోఆప్షన్ సభ్యుడు నసీరుద్దీన్, రవీందర్, భిక్షపతి, శివరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల: యూత్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న సురేష్‌నాయక్

కార్యకర్తలు అధైర్యపడొద్దు

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధైర్యపడొద్దని.. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని మండల కోఆర్డినేటర్ ఎండి.ఫిరోజ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ చాలా అభివృద్ధి పనులు చేసి పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చారని పేర్కొన్నారు. ప్రజల తీర్పును అంగీకరిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో లేక పోయినా ప్రతిపక్షంలో 39 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు. ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి పరిష్కరిస్తారని చెప్పారు.

ముగిసిన గండ దీపం పూజలు



చిల్పూరు: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు గెలుపొందే వరకు చిల్పూరు గుట్టపై గండదీపాన్ని ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు వెలిగించారు. 54 రోజుల తర్వాత సోమవారం గండదీపం పూజలు ముగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి గెలుపొందడంతో గండదీపం పూజలు ముగించినట్లు తెలిపారు.

ఓడించేందుకు కేసీఆర్, హరీశ్ కుట్రపన్నారు

● డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ: జనగామ నియోజకవర్గంలో తనను ఓడించేందుకు కేసీఆర్, హరీశ్‌రావు కుట్రలు పన్నారని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేర్యాల తపాస్‌పల్లి రిజర్వాయర్ నీటిని సిద్దిపేటకు తీసుకుపోయే అవకాశం ఉండదని అడ్డదారులు తొక్కారన్నారు. అలాగే చేర్యాల పరిధిలోని మండలాలను జనగామలో కలుపుతామనే భయం పట్టుకుందని పేర్కొన్నారు. చేర్యాలలో తమ పార్టీకి చెందిన 2వేల ఓట్లను తొలగించి, అక్కడ జనగామలో 9వేల పైచిలుకు ఓట్లను పల్లా కళాశాలలకు సంబంధించిన కుటుంబాల ఓట్లను చేర్చుకున్నారని ఆరోపించారు. ఇందుకు హరీశ్‌రావు సంపూర్ణంగా సహకరించారన్నారు. మోసంతో గెలిచిన గెలుపు విజయం కాదని విమర్శించారు. జనగామ నియోజకవర్గంలో పల్లాకు సంబంధించి కొత్తగా నమోదైన ఓట్లపై ఈసీకి ఫిర్యాదు చేయబోతున్నామని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందన్నారు. పల్లా కుట్రలను బయటపెడతామన్నారు. జనగామ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఓట్లు వేసి ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చిన రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్కకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చెంచరపు శ్రీనివాస్ రెడ్డి, రామగళ్ల పరమేశ్వర్, బడికె ఇందిర, చిర్ర సత్యనారాయణ రెడ్డి, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ రెడ్డి, బనుక శివరాజ్‌యాదవ్, సర్వాల నర్సింగరాజు, లింగాల నర్సిరెడ్డి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, ఆలేటి సిద్ది రాములు, ఎండీ అన్వర్, గంగరబోయిన మల్లేష్, వంగాల కల్యాణి, బాలరాజు గౌడ్, భాస్కర్‌రెడ్డి, మోటే శ్రీనివాస్, జీవన్‌రెడ్డి, జక్కుల వేణు మాధవ్, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, సురేందర్ రెడ్డి, కడారు ప్రవీణ్, శ్రీరాం శ్రీనివాస్, బండ్రు సిద్దులు, కొడం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



జనగామ: సత్యనారాయణ వ్రతం చేస్తున్న భక్తులు



బచ్చన్నపేట: సిద్ధేశ్వరాలయంలో..



బచ్చన్నపేట: పూజ చేస్తున్న భక్తులు

జనగామ: కార్తీక మాస సోమవారం పర్వదినం పురస్కరించుకుని జిల్లా కేంద్రం సిద్దిపేట రోడ్డు గీతాశ్రమంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజేష్ మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. వ్రతాలు నోముకున్న అనంతరం ఆలయంలో పూజలు చేసి కట్న కానుకలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొడిపాక ప్రభాకర్, బాలరాజు తాళ్లపల్లి నాగరాజుతోపాటు తదితరులు ఉన్నారు.

సిద్ధేశ్వరాలయంలో పూజలు

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ సిద్ధేశ్వరాలయంలో సోమవారం భక్తులు పూజలు చేశారు. పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన సోమవారం, కార్తీకమాసం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి గుట్టపై గుండంలో స్నానమాచరించారు. కుంకుమార్చన, లక్ష బిల్వార్చన, గోత్ర నామం, అభిషేకం పూజలు నిర్వహించారు. అలాగే ఆలయం ఎదుట ధ్వజ స్తంభం వద్ద కార్తీక దీపాలను వెలిగించారు. అలాగే పలువురు దంపతులు ఆలయ ఆవరణలో సత్యనారాయణ వ్రతాలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఈఓ చిందం వంశీ అన్ని ఏర్పాట్లను చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, సదాశివుడు, మహాశివుడు, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, గంగం భానుప్రకాష్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

సోనియాగాంధీ రుణం తీర్చుకున్న ప్రజలు



మాట్లాడుతున్న సత్యనారాయణ

పాలకుర్తి టౌన్: తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని పాలకుర్తి ప్రజలు తీర్చుకున్నారని, పాలకుర్తి ఎమ్మెల్యేగా యశస్వినిరెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తిలో ధర్మం గెలిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నమని తెలిపారు. మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, గంగు కృష్ణమూర్తి, పోగు శ్రీనివాస్, చిలువేరు కృష్ణమూర్తి, కారుపోతుల శ్రీనివాస్, అడ్డూరి రవీందర్‌రావు, గడ్డం యాకసోమయ్య, పులి గణేష్, కమ్మగాని నాగన్న, మెరుగు ఉప్పలయ్య, వెంకటేష్, నవీన్, హరీష్, భాస్కర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిలో పాలు పంచుకుందాం



బచ్చన్నపేట: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలలో, పలు అభివృద్ధి పనుల్లో పాలు పంచుకుందామని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో పల్లా ఎమ్మెల్యేగా గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన నాయకత్వంలో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షబ్బీర్, ఎంపీటీసీ మండల ఫోరం అధ్యక్షుడు దూడల కనుకయ్య, నాయకులు బావండ్ల కృష్ణంరాజు, వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, గంధమల్ల నరేందర్, తప్పెట్ల వినోద్‌కుమార్, అయిలయ్య, నర్సిరెడ్డి, నాగేష్, వినయ్ పాల్గొన్నారు.

మోకాళ్లపై నడిచి మొక్కుల చెల్లింపు



మోకాళ్లపై నడిచి మొక్కు తీర్చుకుంటున్న బీరయ్య



మొక్కు తీర్చుకుంటున్న ఈరవెన్ను మహిళలు

పాలకుర్తి టౌన్: రాష్ట్రంతో పాటు పాలకుర్తి నియోజవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా యశస్వినిరెడ్డి మెజార్టీ సాధించడంతో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ అభిమాని బీరయ్య సోమవారం సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం గుట్టపైకి మోకాళ్లపై 365 మెట్లు ఎక్కి మొక్కు చెల్లించుకున్నాడు. ఈరవెన్ను గ్రామానికి చెందిన మహిళలు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమన్న ఆధ్వర్యంలో 365 మెట్టుకొ కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంలో కాటబత్తిని సోమేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. మండలంలోని మల్లంపల్లికి చెందిన తాళ్లపెల్లి సంపత్ ఆధ్వర్యంలో సోమేశ్వరస్వామికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పసులాది వెంకటేష్, ప్రశాంత్, పాలెపు సత్తయ్య, రమేష్, కామారపు సునీల్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ దందాను నిలువరిస్తాం..



మాట్లాడుతున్న కృష్ణమూర్తి

దేవరుప్పుల: వాగు పరివాహక ప్రాంతాల్లో భూగర్భజలాలు పెంపొందించేందుకు దోహదపడే ఇసుకను అక్రమంగా తరలించే దందాను నిలువరిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా అభివృద్ధి మాటును దోపిడి చేసిన ఇసుక దందాదారుల ఆటలు చెల్లనీయమన్నారు. 40 ఏళ్లుగా ఎమ్మెల్యే ప్రాతినిధ్యం లేకుండా నానా అవస్థలు పడిన కాంగ్రెస్ శ్రేణులకు ఊరట కలిగించేలా మామిడాల యశస్వినిరెడ్డికి పాలకుర్తి సబ్బండ వర్గాల ప్రజలు పట్టం కట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రేవంత్‌రెడ్డి నాయకత్వాన ఆరు గ్యారంటీ పథకాలు అర్హులకు అందేలా చిత్తశుద్ధితో పనిచేస్తామని, డిసెంబర్ 3న పాలకుర్తి ప్రజలకు స్వాతంత్రం వచ్చినట్టయిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్, సజ్జన్, నాయకులు మహేందర్‌జీ, పురుషోత్తం, చిలుకూరి చంద్రమౌళి, యాదగిరి, శీను ,రెడ్డి రాజుల రమేష్, సుడిగాల నరేష్ ,పెద్ది శ్రీను, ఉప్పుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల మండలంలో కాంగ్రెస్‌కు మెజారిటీ

కొడకండ్ల: అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి మండల ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వనిరెడ్డికి భారీ మెజారిటీని అందించారు. గత 2018 ఎన్నికల్లో మండలంలో టీఆర్ఎస్ అభ్యర్థి దయాకర్‌రావుకు ఏకపక్షంగా అండగా నిలిచి 9 వేలకు పైగా మెజార్టీని అందించారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో ఓటర్లు భిన్నంగా వ్యవహరించి కాంగ్రెస్‌కు అండగా నిల్చి 5,118 ఓట్ల మెజారిటీని ఇచ్చారు. మండలంలో మొత్తం 36 బూత్‌లకు గాను అన్ని బూత్‌ల్లోను కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యతను చాటుకొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి మొండ్రాయిలోని నాలుగు పోలింగ్ బూత్‌ల్లో 680, నీలిబండతండా బూత్‌లో 206, చెరువుముందుతండా బూత్‌లో 106, లక్ష్మక్కపల్లిలోని మూడు బూత్‌ల్లో 210, రామన్నగూడెంలోని రెండు బూత్‌ల్లో 302, పాకాలలోని రెండు బూత్‌ల్లో 513, రామవరంలోని నాలుగు బూత్‌ల్లో 469, రామేశ్వరం బూత్‌లో 69, కొడకండ్లలోని ఏడు బూత్‌ల్లో 604, కడగుట్టతండలో 315, గుమ్ములబండతండాలో 52, హక్యతండలో 18, రంగాపురంలోని రెండు బూత్‌ల్లో 118, నర్సింగాపురంలో 196, ఏడునూతులలోని మూడు బూత్‌ల్లో 704, రేగులలోని రెండు బూత్‌ల్లో 556 ఓట్ల మెజార్టీ లభించింది. కాంగ్రెస్ పార్టీలో సమర్థులైన ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకున్నప్పటికి కూడా అన్ని గ్రామాల్లో కూడా ఊహించని రితిలో ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి అండగా విలక్షణ తీర్పు నివ్వడం విశేషం.

బహిరంగ ప్రకటన

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc., LL.B.
Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony,
JANGAON, Dist. Jangaon, Cell: 9848430926

మండలంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు పోలైన ఓట్లు

జఫర్‌గఢ్: శాసనసభ ఎన్నికల్లో మండలంలోని గ్రామాల వారిగా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పోలైన ఓట్ల వివరాలు.. హిమ్మత్‌నగర్ బూత్ నంబర్-252లో కాంగ్రెస్ 260, బీఆర్ఎస్ 375, బూత్-253 కాంగ్రెస్ 239, బీఆర్ఎస్ 286, బూత్-254 కాంగ్రెస్ 238 బీఆర్ఎస్ 235 కోనాయిచలం బూత్ -255 కాంగ్రెస్ 340, బీఆర్ఎస్ 479, బూత్-256 కాంగ్రెస్ 232, బీఆర్ఎస్ 70, తిడుగు బూత్-257 కాంగ్రెస్ 150, బీఆర్ఎస్ 220, బూత్ -258 కాంగ్రెస్ 350, బీఆర్ఎస్ 326, సాగరం బూత్-259 కాంగ్రెస్ 227, బీఆర్ఎస్ 366 బూత్ -260 కాంగ్రెస్ 263, బీఆర్ఎస్ 348, బూత్-261 కాంగ్రెస్ 266, బీఆర్ఎస్ 178, తీగారం బూత్-243 కాంగ్రెస్ 385, బీఆర్ఎస్ 330, బూత్-244 కాంగ్రెస్ 331, బీఆర్ఎస్ 289 ఓట్లుపోలయ్యాయి. అలాగే జఫర్‌గఢ్ బూత్ నంబర్ -245 కాంగ్రెస్ 250, బీఆర్ఎస్ 253 బూత్-246 కాంగ్రెస్ 197, బీఆర్ఎస్ 182, బూత్-247 కాంగ్రెస్ 222 బీఆర్ఎస్ 211, బూత్-248 కాంగ్రెస్ 242, బీఆర్ఎస్ 355, బూత్ -249 కాంగ్రెస్ 376 బీఆర్ఎస్ 259, బూత్-250 కాంగ్రెస్ 513 బీఆర్ఎస్ 355, రేగడితండా బూత్-251 కాంగ్రెస్ 359 బీఆర్ఎస్ 522, కూనూర్ బూత్ -174 కాంగ్రెస్ 249 బీఆర్ఎస్ 275 బూత్-175 కాంగ్రెస్ 228 బీఆర్ఎస్ 277, బూత్ -176 కాంగ్రెస్ 308, బీఆర్ఎస్ 229, బూత్ -177 కాంగ్రెస్ 339 బీఆర్ఎస్ 363, తమ్మడపల్లి(ఐ) బూత్-178 కాంగ్రెస్ 217 బీఆర్ఎస్ 406, బూత్ -179 కాంగ్రెస్ 283, బీఆర్ఎస్ 347 తిమ్మంపేట బూత్-180 కాంగ్రెస్ 339 బీఆర్ఎస్ 279, బూత్-181 కాంగ్రెస్ 408 బీఆర్ఎస్ 377 బూత్-182 కాంగ్రెస్ 181 బీఆర్ఎస్ 148, ఉప్పుగల్లు బూత్ -162 కాంగ్రెస్ 449 బీఆర్ఎస్ 408, బూత్-163 కాంగ్రెస్ 397 బీఆర్ఎస్ 393, బూత్-164, బూత్-165 కాంగ్రెస్‌కు 252 ఓట్లు బీఆర్ఎస్ 321 ఓట్లు పోలయ్యాయి. రఘునాథ్‌పల్లి బూత్ నంబర్ -166లో కాంగ్రెస్ 416 బీఆర్ఎస్ 322, బూత్-167 కాంగ్రెస్ 226, బీఆర్ఎస్ 266, షాపల్లి బూత్-285 కాంగ్రెస్ 156 బీఆర్ఎస్ 334, తిమ్మాపూర్ బూత్-286 కాంగ్రెస్ 328 బీఆర్ఎస్ 320, తమ్మడపల్లి (జి) బూత్-287 కాంగ్రెస్ 351 బీఆర్ఎస్ 605 బూత్-288 కాంగ్రెస్ 332 బీఆర్ఎస్ 442, ఓబులాపూర్ బూత్ నంబర్ 289 కాంగ్రెస్ 369 బీఆర్ఎస్ 649, మగ్దుంతండా బూత్-290 కాంగ్రెస్ 315 బీఆర్ఎస్ 407, సూరారం బూత్-261 కాంగ్రెస్ 266, బీఆర్ఎస్ 178, బూత్-261 కాంగ్రెస్ 260, బీఆర్ఎస్ 278, ఐనవోలు మండలానికి చెందిన వెంకటాపూర్ బూత్ నంబర్ 168 కాంగ్రెస్ 304, బీఆర్ఎస్ 378, బూత్-169 కాంగ్రెస్ 396 బీఆర్ఎస్ 371 బూత్-170లో కాంగ్రెస్ 471 బీఆర్ఎస్ 204, బూత్ -171 కాంగ్రెస్ 338 బీఆర్ఎస్ 389, గర్మిళ్లపల్లి బూత్ -172 కాంగ్రెస్ 422 బీఆర్ఎస్ 377, బూత్ నంబర్-173 కాంగ్రెస్‌కు 630 బీఆర్ఎస్‌కు 329 ఓట్లు పోలయ్యాయి.